

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 104 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శుక్రవారం 27 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం

# విఫలమైనట్టే



- స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత
- ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే
- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన్26(సమయజ్యోతి):**

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు.


2లో.

# జీరో గ్రావిటీకి

## అలవాటు పడుతున్నా

## అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

**న్యూఢిల్లీ,జూన్ 26(సమయజ్యోతి):**



భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు.

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

**ములుగు,జూన్26(సమయజ్యోతి):**



2లో.

తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది.

## సీఎం రేవంత్ రెడ్డి

# అవినీతి చక్రవర్తి

- పుస్తకం ప్రచురించి పంచుతాం
- కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు
- తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ
- ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

**హైదరాబాద్,జూన్ 26(సమయజ్యోతి):**

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు.



2లో.

# నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి

అమిత్ షా నిజామాబాద్

పర్యటనలో

కిషన్ రెడ్డి వెల్లడి

**నిజామాబాద్,జూన్26(సమయజ్యోతి):**

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. మిగతా 2లో



# ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం బిఆర్ఎస్

వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,జూన్ 26(సమయజ్యోతి):**



ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.

2లో.

## జనాభా లెక్కల తరవాతే

# డీలిమిటేషన్ ఛాన్స్

విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం

2లో.

**న్యూఢిల్లీ,జూన్26(సమయజ్యోతి)):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి.

## కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

### అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య

### పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

**హైదరాబాద్,జూన్26(సమయజ్యోతి):**

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

### పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ

**హైదరాబాద్,జూన్26(సమయజ్యోతి)):**

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్‌ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్టీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్‌ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్టీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

## ప్రైవేట్ బస్సు బోల్తా: పలువురికి గాయాలు

**మహబూబ్ నగర్,జూన్ 26(సమయజ్యోతి):**

నాగర్ కర్నూల్ జిల్లాలో దోమలపెంట వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. భక్తులు హైదరాబాదు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు.

## బెదరింపు కాల్స్ నేపథ్యంలో ఎంపికి భద్రత పెంపు

**హైదరాబాద్,జూన్ 26(సమయజ్యోతి):**

ఇటీల బెదరింపు కాల్ రావడంతో మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు.

## పోలీస్ కస్టడీ ముగియడంతో జైలుకు కాకాణి తరలింపు

**నెల్లూరు,జూన్ 26(సమయజ్యోతి):**

వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు రోజుల కస్టడీ ముగిసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసులో వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ ముగిసింది. కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో సిట్ డీఎస్పీ రామాంజనేయులు బృందం ఆయన్ను ప్రశ్నించింది. రెండో రోజు కూడా ఒక్క ప్రశ్నకూ జవాబివ్వనట్లు సమాచారం. సిట్ విచారణ ముగియడంతో నెల్లూరు జిల్లా రెండో అదనపు కోర్టులో ఆయన్ని సిట్ అధికారులు ప్రవేశపెట్టారు. అనంతరం నెల్లూరు కారాగారానికి తరలించారు. మొదటి రోజు విచారణలో 30 ప్రశ్నల్లో ఒక్కదానికీ ఆయన సమాధానమివ్వలేదు.

## వాగులో కొట్టుకుపోయిన యువకుడు

**ఆదిలాబాద్,జూన్ 26(సమయజ్యోతి):**

ఆదిలాబాద్ పట్టణ శివారు నిషాన్‌ఘాట్ సమీపంలోని వాగులో ఓ యువకుడు గల్లంతయ్యాడు. డాల్డా కాలనీకి చెందిన శేఖర్ చేపలు పట్టేందుకు వాగుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ అతడు వరద ప్రవాహంలో చిక్కుకుపోయాడు. ఇది గమనించిన కొంతమంది అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు. ఓ వ్యక్తి వాగులోకి వెళ్లి అతడిని బయటకు తీసుకురావడానికి యత్నించినా ఫలితం లేకపోయింది. వరద ప్రవాహంలో శేఖర్ కొట్టుకుపోయాడు. బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది.

ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,‘ అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం‘ అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ‘ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,‘ అని అన్నారు.ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ‘ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి‘ అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్టాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్‌ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్‌ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టే

డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని ‘కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ‘తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్జబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా ’ఈగల్’ అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది‘ అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు‘ అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷÷లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ ’యాక్సియం స్పేస్’.. నాసా, స్పేస్ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కి-విస్నియెవ్స్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

# కేంద్ర హెూంమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, సీ.పీ సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ నెల 29 కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా ఆయన పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర మంత్రి అమిత్ షా హాజరు అవుతుండడంతో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కేంద్ర హెూం మంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సీ.పీ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. సమీక్షా



సమావేశంలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ఇల్లు

సమయజ్యోతి న్యూస్ జూన్ 26 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని చందు నాయక్ తండాలో పడ్వాల్ కిషోర్ తండ్రి జారు సింగ్ వారి యొక్క వంట గది అకాల వర్షాలకు కూలిపోయింది తహసిల్దార్ శ్యాంసుందర్ ఆదేశాల మేరకు ఆర్ ఐ నూర్ సింగ్ వి ఆర్ ఓ షేక్ సల్మాన్ వెళ్ళి పంచనామా చేసి ఇంటి విలువ రూపాయలు 12550 నష్టం వాటిల్లిందని నివేదికను తహసిల్దార్ కు అందించడం జరిగింది



# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 26.

ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్‌కి అదనపు బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రేవంత్ చంద్ర జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అటవీ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలు, జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహెూత్సవం, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు.



# జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, హెల్త్ డైరెక్టర్ అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.



ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

# గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం 38 మంది సిబ్బందికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వారిని శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు. వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.



# 29న పసుపు బోర్డు కేంద్ర కార్యాలయానికి ప్రారంభోత్సవం- అమిత్ షా రాక

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్

ఈనెల 29న నిజామాబాద్ జిల్లా కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా విచ్చేయనున్నారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రధానంగా ఉన్న తక్కూరి వాడ, బద్దం వాడ, యలాలవాడ, గాంధీనగర్ వాడ రైతు సంఘాల పెద్ద మనుషులను కలిసి, తెలంగాణ పసుపు రైతుల సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు, బిజెపి సీనియర్ నాయకుడు బద్దం లింగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతి రెడ్డి, ఎస్.రుక్మాజి, అన్ని సంఘాల సభ్యులను కలిసి, పార్టీలకు రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు శతాబ్దాలుగా నిజామాబాద్ రైతులు కొట్లాడి సాధించుకున్న పసుపు బోర్డు కేంద్రం నిజామాబాద్ కు రావడం అందరికీ గర్వకారణం.. బహిరంగ సభను ఘనంగా జరుపుకుందాం అన్నారు. రైతు సంఘాల పెద్దమనుషులు మహిపాల్, శ్రావణ్, రంజిత్, ప్రతాప్, లింగాపురం నర్సయ్య, జైడి చిన్నారెడ్డి పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# రోదసీ చరిత్ర లో మైలు రాయి




భారత రోదసీ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములను తీసుకుని డ్రాగన్ అంతరిక్ష నౌక రోదసీలోకి ప్రయాణం ఆరంభించింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 10 నిముషాల తర్వాత రాకెట్ నుండి డ్రాగన్ క్యాప్సుల్ విడిపోయి అంతరిక్ష స్టేషన్ దిశగా తన ప్రయాణం కొనసాగించింది. పలు అంతరాయాలు, జాప్యాల అనంతరం యాక్సిమ్ మిషన్ ప్రారంభమైంది. వాస్తవానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి వుంది. కానీ ఆరుసార్లు వాయిదాపడింది. బుధవారం కూడా ప్రయోగానికి కొద్ది నిముషాల ముందు సాఫ్ట్‌వేర్‌లో ఏదో సమస్య తలెత్తగా వెంటనే శాస్త్రవేత్తలు జోక్యం చేసుకుని సరిదిద్దడంతో ప్రయోగం సాఫీగా జరిగింది. దాదాపు 28గంటల ప్రయాణం అనంతరం వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్)కు చేరుకుంటారు. భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.30గంటలకు అంతరిక్ష నౌక ఐఎస్-ఎస్‌తో డ్రాగన్ క్యాప్సుల్ అనుసంధానమవుతుంది. 31 దేశాలు%Ÿ%60 అధ్యయనాలుఈ మిషన్‌లో గ్రూపు కెప్టెన్ శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు. మరో ముగ్గురు క్రూ మెంబర్స్ వుంటారు. వారు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గి విట్సన్, పోలెండ్‌కి చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోజ్ ఉజన్స్కి, హంగేరికి చెందిన మిషన్ స్పెషలిస్ట్ తిబూర్ కపు. మొత్తంగా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహించే 60 శాస్త్రీయ అధ్యయనాలు, కార్యకలాపాలపై ఎఎక్స్-4 బృందం పరిశోధనలు జరపనుంది. ఈ దేశాల్లో భారత్, అమెరికా, పోలెండ్, హంగేరి, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, యుఎఇ, ఇంకా పలు యూరప్ దేశాలు వున్నాయి. నాసా నిర్వహించనున్న ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో కూడా శుభాంశు పాల్గొంటారు.దాదాపు 41ఏండ్ల తర్వాత భారత వ్యోమగామి అంతరిక్షంలో గడపబోతు న్నారు. గతంలో 1984లో సోవియట్ యూనియన్‌కి చెందిన సోయుజ్ అంతరిక్ష నౌకలో రాకేష్ శర్మ అంతరిక్షం లోకి వెళ్ళగా ఇప్పుడు శుభాంశు శుక్లా రెండో భారతీయుడుగా చరిత్ర సృష్టించారు.ప్రయాణం ఆరంభించగానే శుభాంశు శుక్లా మొదటి సందేశం పంపుతూ, "నా దేశ ప్రజలకు నమస్కారాలు. 40ఏళ్ళ తర్వాత మనం మళ్ళీ రోదసీలోకి వెళుతున్నాం. ఇది చాలా అద్భుతమైన ప్రయాణం. నేను ఒంటరిని కానని, నాతోపాటు మీరందరూ వున్నారని నా భుజస్కంధాలపై వున్న ఈ త్రివర్ణ పతాకం నాకు చెబుతోంది." అని ఆయన ఉద్వేగంగావ్యాఖ్యానించడం తో అందరి మనస్సు పులకరించింది .ఇది తన ప్రయాణం కాదని, భారత మానవ సహిత రోదసీ కార్యక్రమానికి నాంది అని వారు పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో నా దేశ ప్రజలందరినీ భాగస్వాములను చేయాలనుకుంటున్నాను. మనందరం కలిసి భారత మానవ సహిత రోదసీ కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. జై హింద్, జై భారత్" అని వ్యాఖ్యానించారు. 140కోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శు భాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళారు ఈ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుందాం డ్రాగన్ రోదసీలోకి దూసుకెళ్ళగానే ప్రతీ భారతీయుడు హర్షం వ్యక్తం చేశారు. శుక్లాను చూసి భారత్ గర్వపడుతోంది దేశ చరిత్రలో ఇదొక కీలకమైన మైలురాయి భారత అంతరిక్ష చరిత్రలో నిలిచిపోయే ఘట్టం ఆవిష్కృతమవుతున్న వేళ భారత వైమానికదళ అధికారి, వ్యోమగామి శు భాంశు శుక్లా తల్లి ఆశా శుక్లా భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతండ్రి శంభు దయాళ్ శుక్లా స్పందిస్తూ ఇది తన జీవితంలో అత్యంత ఆనందకరమైన రోజని వ్యాఖ్యానించారు. ఇలాంటి బిడ్డకు తండ్రి కావడం అదృష్టమన్నారు. 14 రోజుల్లో ఇస్రో ఏడు ప్రయోగాలుఅంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా బృందం 14రోజుల పాటు వుంటుంది. ఈ సమయంలో సైన్స్, వాణిజ్య కార్యకలాపాలపై పరిశోధనలు, ప్రయోగాలు నిర్వహిస్తారు. ఇస్రో తరపున మొత్తంగా ఏడు ప్రయోగాలు నిర్వహించనున్నారు. సుదీర్ఘకాలం రోదసీ యాత్రలు జరిపే సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రాణాధార వ్యవస్థల విషయంలో పురోగతి సాధించడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో వుంది. రోదసీలో భార రహిత స్థితిలో తేలియాడే సమయంలో శరీరంలోని ఎముకలు, గుండె కండరాలు, రోగ నిరోధక వ్యవస్థ, రక్త నాళాలపై వుండే ప్రభావాలపై కూడా వీరు పరిశోధనలు అంటున్నారు జయహో శుక్లా మా అందరి పక్షాన మీకు జేజేలు కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

# పాకిస్తాన్ యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన సాహసోపేత భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా -నేడు ఆయన వర్ధంతి

పాకిస్తాన్ యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన సాహసోపేత భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా ఆయన పూర్తి పేరు శాం హెర్మస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా. 1971లో పాకిస్తాన్తో యుద్ధం లో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుదయ్యారు. మొత్తం ఐదు యుద్ధాలలో పాల్గొన్నారు. గూరా? రైఫిల్స్‌తో ఆయనకున్న అనుబంధానికి గుర్తుగా అందరూ ప్రేమతో ఆయనను 'శ్యామ్ బహదూర్' అని పిలుచుకుంటారు. ఒకేఒక్క వాక్యం.. లొంగిపోండి లేదా తుడిచి పెడతాం.. అంతే 93000 మంది యుద్ధ ఖైదీలు ప్రాణభీతితో లొంగిన చారిత్రాత్మక దృశ్యానికి దారితీసింది..1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్‌లోని పార్సీ దంపతులకు మానెక్‌షా నలుగురు అన్నలు ఇద్దరు అక్కల మధ్య ఐదవ వాడిగా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వచ్చారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దంపట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడి పోవడమేకాదు, 45,000 మంది పాక్‌సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచితరీతిలో గౌరవించింది. న్యూమోనియాకు చికిత్స పొందుతూ, కొంత సహజమయిన వృద్దాప్యం వలన జూన్ 27, 2008 గురువారం అర్ధరాత్రి 12.30 గంటలకు భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని జీవితంలో అలసిపోయి శాశ్వతంగా చుట్టూ ఉన్న కుటుంభ సభ్యుల మధ్య ప్రశాంతంగా ఈ లోకాన్ని వీడారు. గొప్ప యోధుడిగానే 94 ఏళ్ల పరిపూర్ణ జీవనం సంతోషంగా గడిపారు.

( పెండ్యాల రామ్ కుమార్, మంథని)




# స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర చటర్జీ

-నేడు ఆయన జయంతి

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందే మాతరం రచయిత బకీం చంద్ర ఛటర్జీ 27 జూన్ 1838న బెంగాల్‌లోని కంతల్‌పురాలో జన్మించారు . బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. తండ్రివలెనే ఈయన కూడా డిప్యూటీ కలెక్టరయ్యాడు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాలకుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మొదలైన 15 నవలలు రాశాడు. దేశాన్ని మాతృమూర్తిగా సంబో ధిస్తూ... దేశభక్తిని ప్రబోధిస్తూ... 'వందే మాతరం' గేయం రాసిన తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' న వలలో పొందు పరిచాడు. ఈ న వల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించబడడం వలన ఈ గేయం దేశవ్యాప్తంగా ప్రచా రాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభు త్వం నిషేధించింది. ఈయన 55 ఏళ్ళ వయస్సులో 8 ఏప్రిల్ 1894 లో కల కత్తాలో పరమ పదించారు.

### వందేమాతర గేయం యొక్క పూర్తి భావం:

భారతమాత నీకు వందనం గల గల పారే ప్రవాహవాలతో సుభిక్షమైన పాడి పంటలతో మలయమారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనం
ఓ భారత మాత నీకు వందనాలు
చల్లని వెన్నలలు కలిగిన రాత్రులతో, విక సించిన పువ్వులు పచ్చని చెట్ల శోభతో
స్వచ్ఛమైన నవ్వులు మధురమైన మాటలతో మాకు సుఖములను వరములనిచ్చు మాత నీకు వందనాలు
ఓ భారతమాత నీకు వందనాలు
కోట్లాది గొంతుకలు నినాధములు కలిగిన, అనేక కోట్ల భుజములు కరములు కలిగిన దేవి అబలలకు బలమునిచ్చు శక్తివి, బహు శక్తులు ధరించిన మాతా , శత్రువులనుంచి మమ్ము రక్షించే మాతల్లి నీకు వందనాలు
ఓ భారతమాత నీకు వందనాలు
నీవే విధ్యవు నీవే ధర్మము నీవే హృదయము నీవే మర్మము మా శరీరములో ప్రాణము నీవే మాలో శక్తివి నీవే, భక్తివి నీవే మా హృదయ మందిరములో ప్రతిమవు నీవే
ఓ భారతమాత నీకు వందనాలు
పలు ఆయుధములు చేతపట్టిన దుర్గా మాతావు నీవే , పద్మధలమునందు విహరించే లక్ష్మివి నీవే
జ్ఞానాన్ని ప్రసాదించు శారదా మాతవు నీవే తల్లి నీకు నమస్కరించుచున్నాము కమలా అమలా అతులా సుజలా సుఫలా మాత నీకు వందనం ఓ భారతమాత నీకు వందనాలు
శ్యామలా సరళా సుశ్మితా అలంకృతా మా భారము మోయు భారత మాత నీకు వందనము ఓ భారతమాత నీకు వందనాలు



# సామాజిక తోటల పెంపకం పరిశీలన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం చిట్టాపూర్ లో గురువారము ఎంపీడీవో, ప్రత్యేక అధికారి విజయభాస్కర్ రెడ్డి సామాజిక తోటల పెంపకాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరకాల గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ

హన్మకొండ జిల్లా పరకాల శాఖ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు చిట్యాల మండలము జడల్ పేట గ్రామానికి చెందినతెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి సుమారు 5000 రూపాయాల విలువ అయిన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు డీ రాజేంద్ర ప్రసాద్ కి అంద చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యావేత్త ఎస్ వి విద్యా సంస్థల అధినేత డా సిరికొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని స్వాతంత్రోద్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు ఉపాధ్యాయులు కవి కామిడి సతీష్ రెడ్డి పరకాల గ్రంథాలయం కి స్వంతముగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కి వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని పరకాల గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరన చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు యడ్ల సుధాకర్ జర్నలిస్టీ రేపాల నర్సింహా రాములు రంగ స్థల కళాకారులు ఏర్కొండ రామ దాసు బి ఎం ఎస్ సీనియర్ నాయకులు ఆడగాని జనార్ధన్ రావు గ్రంథాలయ సిబ్బంది అరుణ పాఠకులు నూతన్ యాట రాజేందర్ రవి సురేష్ నవీన్ శ్రీనివాస్ అజయ్ సుమలత మేఘన శ్రీకాంత్ పాల్గొన్నారు



# పోలీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక మెగా ర్యాలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు బహుళ శాఖల సమన్వయంతో వివిధ పాఠశాలల విద్యార్థుల ఉపాధ్యాయులతో మందమర్రి మార్కెట్ ప్రాంతంలో మేగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, సింగరేణి ఏరియా జీఎం దేవేందర్, ఎస్ఐలు నాయకులు మాట్లాడుతూ నార్కోటిక్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత కొన్ని గంటల పాటు మత్తులో ఉండొచ్చు ఈ సమయంలో యువత ఆలోచించే స్థితిలో ఉండరు ఇది హత్యలు, లైంగిక దాడులు, దొంగతనాలు వంటి నేరాలకు దారి తీస్తోందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి వారిని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేసి వారి జీవితాలను నాశనం చేయడం కంటే వారికి మార్గ నిర్దేశం చేయడమే పోలీసుల ధ్యేయం అని అలాంటి వారికీ డిహైడ్రేషన్ సెంటర్ కు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు, సింగరేణి పర్సనల్ మేనేజర్, ఎస్ఓ టూ జీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు చదవడం పై నిత్యం అభ్యాసన చేయించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులతో చదవడం పై నిత్యం అభ్యాసన చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారులకు సంబంధించిన అన్ని వివరాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తూ, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.పాఠ్య పుస్తకాలను చదివించి, విద్యార్థుల సామర్థ్యాలను, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును, వంటకాలనిపరిశీలించారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం బోధించి, ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ మీద వంట తయారు చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదవడం ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులతో పేర్కొన్నారు. చదవడం, రాయడం పై ప్రత్యేకంగా దృష్టి సారించి, విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులనుఆదేశించారు. చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాన్ని



ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..ఉన్నత స్థానాలకు ఎదగాలి

## విజేతలకు ప్రశంసా పత్రాలు, పతాకాలు అందజేసిన కలెక్టర్, ఎస్పీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా గురువారము రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, విద్యార్థులు, పోలీస్ అధికారులతో కలిసి, సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీశారు. ప్రజలను ఆకట్టుకుంటూ ఆలోచింపచేసేలా ఉన్న లిగంజాయి రహిత సమాజం%–%మనందరిబాధ్యతలి – లిడ్రగ్స్కి నో చెప్పండిలి – లిఆరోగ్యమే అసలైన సంపదలి వంటి ప్లకార్డ్స్, నినాదాలు చేశారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు, యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ




నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా.. తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు. అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు.. తయారు చేసిన పెయింటింగ్ లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అలాగే యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్, ఎస్పీ, అధికారులు సంతకాలు చేశారు.కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ పరివర్తన, నషా ముక్త్ భారత్ అభియాన్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు, మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి, శరీర మానసిక సామర్థ్యాన్ని నశింపజేస్తాయని ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఎస్సై నరేష్ పేర్కొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం మిషన్ పరివర్తన, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గంజాయి మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారి, బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు, మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తామని, హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా సమాచారం, బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 ,1098 కి సమాచారాన్ని అందిస్తే, సూచనలు సలహాలు ఇవ్వడం




జరుగుతుందని డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామూహిక ప్రతిజ్ఞ చేయించి, గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆవునూరు గొప్ప వ్యక్తులు స్ఫూర్తిదాయకం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఆవునూరు గొప్పతనాన్ని, గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.నలిమెల భాస్కర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు జిల్లా పరిషత్ పాఠశాలను గురువారము సందర్శించిన సందర్భంగా గ్రామ ఔనత్యాన్ని, అక్కడి పండితులు, కవులు పండితుల గురించి తెలిపి, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అదే గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లా తొలి కథా రచయిత ఆవునూరి వేణుగోపాలరావు, ఆచి వెంకట శాస్త్రి ఏడవ తరగతి పాఠ్య పుస్తకంలో మా ఊరు అనే పాఠాన్ని రాసింది ఆయనేనని గుర్తు చేశారు. విద్యార్థులు విద్యాభ్యాసాన్ని ఎంత మాత్రము నిర్లక్ష్యం చేయరాదని హితువు పలికారు. ఈ దేశ సంపద మీరేనని, దేశ ఔన్నత్యాన్ని కాపాడగలిగేది మీరేనన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్, నలిమెల సావిత్రి, ఉపాధ్యాయులు శారద, పరుశరాములు, లక్ష్మీనారాయణ, గణేష్, విశ్వనాథ్, కె.కవిత, మనోహర్, సువర్ణ, టి.కవిత, పద్మలత, ప్రభాకర్, దీప్తి, శ్రీలత పాల్గొన్నారు.




# గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం 38 మంది సిబ్బందికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వారిని శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు. వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.



# ఫౌండేషన్ సేవలు ఆదర్శం డా. శ్రీహరి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణంలో పౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ స్వచ్ఛంద సేవలు ఆదర్శనీయమని గీతా నర్సింగ్ హెూం వ్యవస్థాపకులు డా.శ్రీహరి నారాయణ పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తే తమవంతు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా అర్గుల్ సురేశ్, రాంప్రసాద్, నూకల శేఖర్, పూల శ్రీనివాస్ ఉన్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చత్రపతి సాహు మహారాజ్ జయంతి

**సమయజ్యోతి న్యూస్**

**ప్రతినిధి మందమర్రి**

పట్టణ జయశంకర్ చౌరస్తాలో చత్రపతి సాహు మహారాజ్ జయంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్, విహెచ్పీఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చత్రపతి సాహు మహారాజ్ 26 జూన్ 1874 మహారాష్ట్రలో బోన్స్లే రాజవంశానికి చెందిన ఒక యాదవ రాజు భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజ్ చత్రపతి సాహు మహారాజ్ ప్రజా స్వామ్యవాదని మొదటిసారి భారతదేశంలో తన ప్రభుత్వంలో అన్ని కులాల వారికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు తన మంత్రివర్గంలో స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. చత్రపతి సాహు మహారాజుని ఆదర్శంగా తీసుకొని ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీ లు ఐక్యంగా ఏర్పడి రాజ్యాధికారం సాధించే దిశలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గజలి లక్ష్మణ్, దాసరి రామన్న, ఎడ్ల శంకర్, లయోలా కుమార్, సామల విద్యాసాగర్, పాత వీరస్వామి, నారా లింగయ్య, ఏ సత్యనారాయణ, రామ టెంకి దుర్గారాజ్, తాళ్లపల్లి బాలరాజ్, మామిడి పాపన్న, గుడి కందుల సమ్మన్న, దొరిశెట్టి రామన్న, ఉదయ రాజ్, నోముల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి -కృష్ణ ఎస్ ఐ నవీద్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కృష్ణ ఎస్ఐ నవీద్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండలంలోని ముడుమాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ ,గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొక్కలు నాటడం వల్ల మనకు మంచి ఆక్సిజన్ తో ఆరోగ్యం వస్తుందని అలాగే మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని కాబ్బటి విద్యార్థులు తమ దృష్టి చదువుపై సారించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు.అలాగే విద్యార్థులు తమ చుట్టుపక్కల ఉన్న వారూ ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వంటివి సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజముద్దీన్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ కూర్మయ్యా, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కృష్ణ పోలీసులు బృందం తదితరులు పాల్గొన్నారు.





# ప్రాథమిక పాఠశాలను తనిఖీ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన -కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో బడిబాటలో నమోదు అయిన విద్యార్థుల వివరాలు,మధ్యాహ్న భోజనం రికార్డులు, ఉపాధ్యాయులు వివరాలు, ఎఐ పైలట్ ప్రాజెక్ట్ నిర్వహణ-ఎఏక్స్యల్ తరగతులను పరిశీలించారు. ఆన్లైన్ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా నూతనంగా బడిలో చేరిన దాదాపు 86మంది విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు,మధ్యాహ్నం భోజన బియ్యం, అదనంగా ముగ్గురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు రవికుమార్,ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్లు శివలీల, శిరీష, పీఈటీ సోఫీ, సర్వీస్ పర్సన్స్ వెంకటేష్, శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ,సురేఖ, చాంద్ బీ తదితరులు పాల్గొన్నారు.



# సాయి చంద్ యాది సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత**

**వనపర్తి జిల్లా.**

ఈ నెల 29 న, అమరచింత మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ కెరటం, గాన గాంధర్వుడు దివంగత వేద సాయిచంద్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని సాయి చంద్ కోరారు. ఈ సందర్భంగా వేద సాయి చంద్ యాది సభకు సంబంధించిన కరపత్రాలను ఆమె ఇంటింటికి పంపిణీ చేస్తూ సాయిచంద్ యాది సంస్కరణ సభకు రావాలని అందరిని ఆహ్వానిస్తూ ప్రచారం నిర్వహించారు.సాయి చంద్ కు జన్మనిచ్చిన నేల తల్లి సొంత ఊరు అమరచింత నుండి ఆయన విగ్రహాన్ని స్థాపించాలని సంకల్పంతో ఇక్కడి నుండి విగ్రహం స్థాపనకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఈనెల 29 న,సాయంత్రం 4 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మాజీ మంత్రి కె. తారకరామారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావు, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, సాయిచంద్ అభిమానులు, కవులు కళాకారులు, గాయకులు,రచయితలు, మేధావులు పాల్గొంటారని అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయేంద్ర, పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్.ఎ. రాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ భూషణ్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్. చిన్న బాలరాజు, సౌండ్ శేఖర్, మాజీ కౌన్సిలర్ లెనిన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ అబ్రహం, కేజీ జయ సింహ రెడ్డి, ఎం. నరేష్ రెడ్డి,జింక రవి, డిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఎల్ గోపాల్ నాయక్, తోకలి చిన్న నరసింహ, బి జలంధర్, డి సీ పురుషోత్తం, దిలీప్, షంషీర్, కలాం పాష, నిమ్మకాయల అల్లీ పాష, పట్నం సూరి, శరత్,ఎస్. ఎస్. జాన్, కోరి శ్రీనివాసులు, డ్రైవర్ శ్రీను,తిరుమల జగన్నాథం, ఎస్. సుమంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 26**

**బజార్ హత్నూర్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్ష సమావేశంలో జడ్పీ హాల్ మంత్రులు జూపల్లి కృష్ణారావు గడ్డం వివేక్ అధ్యక్షతన సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో 64 వేల మంది రైతుల్లో ఇంకా 32 వేల మంది రైతులకి రుణమాఫీ జరగలేదుఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలకు సైతం భూ భారతిలో చేర్చి వారసత్వ సడలింపు ఇవ్వాలిఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అని ప్రభుత్వం చెబుతుంది కానీ అధికారులు లబ్ధిదారులకు ఇబ్బందులు పెడుతున్నారు పొలంబాట రోడ్లు మంజూరు చేసిన మొరం తీసుకెళ్తే అడ్డుకుంటున్నారు. మొరం లేకుండా పొలంబాట రోడ్లు ఎలా వేస్తారుఏజెన్సీ ప్రాంతాల్లో డాక్టర్లు పనిచేయడమే గొప్ప వారిని ట్రన్స్ఫర్లు చేయడం సరికాదుముందుగా రైతు రుణమాఫీ పూర్తయిందని ఒక పక్క ప్రభుత్వం సంబురాలు చేస్తుంది కానీ నా బోథ్ నియోజకవర్గంలో 64 వేల మంది రైతులలో కేవలం 32 వేల మందికే రుణమాఫీ జరిగింది. ఇంకా 32 వేల మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. అదేవిధంగా పోడు భూములు సాగు చేస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు భూ భారతిలో గల ఖాస్తూకాలంలో చేర్చితే బాగుంటదన్నారు. బోథ్ నియోజకవర్గంలో కేవలం గిరిజనులే కాకుండా గిరిజనేతరులు సైతం అనేక ఇబ్బందుల్లో ఉన్నారని వారిని సైతం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా తీసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించిన కూడా అధికారులు మాత్రం ఎక్కడికక్కడ వాహనాలను ఆపేసి లబ్ధిదారులకు ఇబ్బందులు పెడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో డాక్టర్లు పని చేయడమే గొప్ప విషయమని అలాంటి సందర్భంలో బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ సర్జన్ డాక్టర్ బదిలీ సరికాదని అలాగే జిల్లా డాక్టర్ల పూర్తి అధికారం జిల్లా కలెక్టర్లకే ఇవ్వాలని అంటున్నారు. మొరం లేనిది పొలం బాట రోడ్లు ఎలా వేయాలని మండిపడ్డారు. వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.



## బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలో ఈనెల 29న, తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుక గాయకుడు దివంగత సాయి చంద్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్,సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయి చంద్ పరిశీలించారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జయేంద్ర, బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. ఏ. రాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూషణ్ గౌడ్, ఎం. నరేష్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్. చిన్న బాలరాజ్, ఎస్.అబ్రహం,సౌండ్ శేఖర్, మాజీ కౌన్సిలర్ లెనిన్, జింక రవి,డి. సి. రాజశేఖర్, పట్నం సూరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం- జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి తో కలిసి ఆయన జిల్లా కేంద్రానికి వచ్చిన నేపథ్యం లో మంత్రులుగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు రావడంతో వారికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు,ఎస్పీ లు,ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.గురువారం స్థానిక గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాపు,జై భీం,జై సంవిధాన్ నినాదాలు చేశారు.అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా,అభిలాష అభినవ్,వెంకటేష్ దోత్రే,కుమార్ దీపక్,ఎస్పీలు అఖిల్ మహాజన్,క్రాంతి లాల్ పాటిల్,జానకి షర్మిల,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్,ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా,ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమబిందు తదితరులు మంత్రులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అక్కడి నుండి అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణ రావు,గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళతామని జిల్లాలోని ఆదివాసీల పరిస్థితులను మెరుగుపరిచి జిల్లా అభివృద్ధి బాటన నడిచేలా శాయ శక్తులా కృషి చేస్తామన్నారు.అహింస పద్దతిలో శాంతియుతంగా స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మ గాంధీని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు.మహాత్మా గాంధీ ఆలోచన విధానం,బీ.ఆర్.అంబెడ్కర్ అనుసరించిన జీవన విధానం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ఫలాలు అందించేందుకు మరింత బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు సూచించారు.జిల్లా పర్యటనలో భాగంగా గురువారం స్థానిక %ఓజూ% సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఉమ్మడి జిల్లాల ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.ఆయా శాఖల వారిగా సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ముందుగా రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.మంత్రులుగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన నేపథ్యంలో వారిని సత్కరించి అభినందనలు తెలియచేశారు.అనంతరం ఆయా జిల్లాల కలెక్టర్లు శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వివరాలను వెల్లడించారు.శాఖల వారిగా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యేలు పలు సమస్యలను ప్రస్తావించగా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఈ సందర్భంగా మంత్రులు స్పష్టం చేశారు.సమావేశంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా,అభిలాష అభినవ్,వెంకటేష్ దోత్రే,కుమార్ దీపక్,ఎస్పీలు అఖిల్ మహాజన్,క్రాంతి లాల్ పాటిల్,జానకి షర్మిల,ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్సీ దండె విట్టల్,ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,పాయల్ శంకర్,మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు,అనిల్ జాదవ్,కోవ లక్ష్మి,పాల్వాయి హరీష్ బాబు,వెడమ బొజ్జు పటేల్,రామారావు పాటిల్ తో పాటు ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాల ఫలాలు పూర్తి పారదర్శకతతో నిర్ణిత సమయంలో అర్హులకు చేరాలన్నారు.ప్రభుత్వాలు చేసే చట్టాలు అమలు చేసే బాధ్యత అధికారులపై ఉన్నందున అధికారులు మనస్ఫూర్తిగా విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని పేర్కొన్నారు.గ్యాస్ సబ్సిడీ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.భూ భారతి ద్వార నిర్దేశిత సమయంలోపు సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని,గ్రామస్థాయిలోనూ పథకాల అమలుపై సమగ్ర నివేదిక



రూపొందించాలని తెలిపారు.ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు.ఎటువంటి సమస్య ఉన్నా జిల్లా ప్రజలు దరఖాస్తును సంబంధిత అధికారికి వాట్స్ అప్ ద్వార అందించాలని,వాటిపై రివ్యూ చేసి పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు. సమష్టి కృషితో పని చేసి సత్ఫలితాలను సాధించలన్నారు.అదేవిధంగా గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా జూపల్లి కృష్ణ రావు నియమితులు కావడం అదృష్టమని,అన్ని సమస్యలపై ఆయనకు అవగాహన ఉందన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని, తాజాగా రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో పెట్టుబడి సహాయం అందించిందన్నారు.గ్యారంటీ కార్డు ప్రకారం పథకాలు అమలు కావాలంటే అధికారులు మరింత చిత్తశుద్ధితో,బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ తో పాటు సీఎంఆర్ఎఫ్ ను సైతం సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని,సీఎంఆర్ఎఫ్ కింద 900 కోట్లు విడుదల చేశామన్నారు.విద్య రంగానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదలకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు చేశామన్నారు.గ్యాస్ సబ్సిడీ పథకం ప్రత్యేక దృష్టి సారించాలని,అనంతరం ఆదిలాబాద్ నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రస్తావించారు.చనాక కొరట బ్యారేజ్ కోసం నిధుల మంజూరు,రిమ్స్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో వైద్యుల నియామకం,ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన పనుల్లో పురోగతి,రైతులు ఎదుర్కుంటున్న పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు.

# ఆదిలాబాద్ లో మంత్రులకు ఘన స్వాగతం గజమాలతో స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రులకు అపూర్వ స్వాగతం లభించింది.మంత్రుల హోదాలో గురువారం తొలిసారి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటకశాఖ,ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణారావు,ఉమ్మడి జిల్లాకు చెందిన గనులు,కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మావల బైపాస్ వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మంత్రులను శాలువాలతో సత్కరించిన కంది శ్రీనివాస రెడ్డి భారీ గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మావల బైపాస్ వద్ద మంత్రులకు ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది.కొమురంభీం చౌక్ లో భీం విగ్రహానికి,గాంధీ పార్కులో మహాత్ముడి విగ్రహానికి,జగ్జీవన్ రామ్ చౌక్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,చివరగా అంబేద్కర్ చౌక్ లో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి,మాజీ ఎంపీ సోయం బాపురావు,డీసీసీబీ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు సుగుణక్క,నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు,బోథ్,ఆసిఫాబాద్ నియోజకవర్గాల ఇంఛార్జిలు ఆడే గజేందర్,శ్యాంనాయక్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఇన్చార్జి మంత్రి -జూపల్లి కృష్ణారావు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ సంక్షేమ వసతి గృహం ఆవరణలో కోటి 40 లక్షలతో నిర్మించిన మైనారిటీ కామన్‌సర్వీస్ సెంటర్ ను గురువారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపి నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని పురోభివృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా,ఎమ్మెల్సీ దండే విఠల్,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,మాజీ మంత్రి వేణుగోపాల చారి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన, ఏఐసీసీ సెక్రటరీ విష్ణు నాథన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, పరిశీలకులు కత్తి వెంకటస్వామి, సత్యనారాయణ గౌడ్, వేణుగోపాల్ యాదవ్ లతో కలిసి, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సాధించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం. పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వమని, బిజెపి వాళ్లు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు చెప్పాలన్నారు. ఈరోజు బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త, పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలి. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు. ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి, నాయకులు గా తీర్చిదిద్దుతాం అన్నారు. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలిఏఐసీసీ ఆదేశాల మేరకు గ్రామ, మండల, బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలికార్యకర్తలకు బాధ్యతలు, పదవులు ఇవ్వడమే మా లక్ష్యం. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారని అన్నారు. ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాధం మాట్లాడుతూ ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. మోడీ గుజరాత్ రాష్ట్రం దేశము లోనే రోల్ మోడల్ గా చేస్తానని,చేయలేదు. అదే రేవంత్ రెడ్డి గారు దేశంలోనేతెలంగాణ ను రోల్ మోడల్ గా చేసిచూపించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు చేశారు సోనియా గాంధీ నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారు. ఆహార భద్రత కార్డు తీసుకువచ్చి పేదలను ఆదుకున్నారు. గిరిజనులకు దళితులకు భూములు అందించారు. దేశవ్యాప్తంగా 71 వేల కోట్ల రుణమాఫీ అందించారు. రైతులకు చేనేత కార్మికులకు కూడా దేశవ్యాప్తంగా 5000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు. బిజెపి ప్రభుత్వంలో రైతులపై నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది ప్రాణాలు తీసుకున్నారు. కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి అధికారం రావడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు. ప్రజలు అన్ని గమనించారు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పుంజుకొని అధికారంలోకి వస్తుంది అన్నారు. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి అన్నారు. లోక్ సభ సభ్యుడు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి. యంత్రాంగంలో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలిచిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి. కావున మనలో మనం కలిసి ఉండాలి. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు జరుగుతాయని, అనర్థాల కారకులకు శిక్షలు పడతాయని జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ రాధిక జైస్వాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో గురువారము జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాద సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, సైకియాట్రిస్ట్ డా.ప్రవీణ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, రిజర్వ్ ఎస్సై సాయికిరణ్, హెచ్ఎం నాగుల భాగ్యరేఖ పాల్గొన్నారు.

# పేదలకు బ్రేడ్లు, పండ్లు పంపిణి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ నాయకుడు మెర్వ రాజు జన్మదినం సందర్భంగా 10 మంది పేదలకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేసి అనంతరం వారి కుటుంబాలకు నెలకు సరిపడే నిత్యవసర వస్తువులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్,బిజెపి పార్టీ నాయకులు ఎం. విజయ్ యాదవ్, కిన్నెర అర్జున్ కుమార్, సాకలి రవి, మెర్వ అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ రిపోర్టర్ అరెస్ట్

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

మండలంలోని సీతాగొంది గ్రామానికి చెందిన సంతోష్ గౌడు ని నీవు అక్రమంగా తెల్ల కల్లు బట్టీని నడిపిస్తున్నావని బెదిరిస్తూ రూ. 10,000/- డిమాండ్ చేసిన భూమేష్ అనే వ్యక్తిని ఫిర్యాదు వచ్చిన మేరకు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ మధు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు భూమేష్ అనే వ్యక్తి నేను ప్రెస్ రిపోర్టర్ అని నవజ్యోతి అనే పత్రికలో పని చేస్తున్నానని నువ్వు అక్రమంగా తెల్ల కల్లు బట్టీని నిర్వహిస్తున్నావని, నాకు పోలీసు ఉన్నతాధికారులు అందరూ తెలుసునని, నాకు పదివేల రూపాయలు ఇవ్వకపోతే నీ కల్లు బట్టీని శాశ్వతంగా మూసివేయిస్తానని సంతోష్ గౌడ్ ని బెదిరించి రూ. 10,000/- వేలు డిమాండ్ చేయగా సదరు బాధితుడు సంతోష్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ. మధు కృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.



# మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రుక్కయ్య బేగం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం జరిపారు. విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ వీధుల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వసీం భాను, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారము వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై ఏఎన్ఎం సుజాత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వేడి ఆహారం భుజించాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రధాన విధులలో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు మంజుల, పర్వీన్ బేగం, రాధా, లలిత, మైనార్టీ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాం ఎంపీడీవో కు వినతి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం 2025 జూలై 9న దేశవ్యాప సమ్మెలో గ్రామ పంచాయితీ కార్మికులం పాల్గొంటామని పేర్కొంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బిర్ల బీరయ్యకు జిపి కార్మికుల మండల సంఘం అధ్యక్షుడు లోకిన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు.



# మాదక ద్రవ్యాల నివారణకై సామూహిక ప్రతిజ్ఞ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మాదక ద్రవ్యాల నివారణ కోసం సామాజిక బాధ్యతగా కృషి చేస్తామంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారము హెచ్ఎం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు సామూహిక ప్రతిజ్ఞ చేశారు.



# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

## -పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం-జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

**న్యూఢిల్లీ,జూన్26సమయజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చుని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్వి భజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తు న్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

## ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.



# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

## -ఎపి అభివృద్ధికి చంద్రబాబు పక్కా ప్రణాళిక-కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**రాజమండ్రి,జూన్26సమయజ్యోతి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్టల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్టలకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్టలపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి



ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

## అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య

## పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:** స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చునేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# శాంతిభద్రతలకు వఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం

### ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు

### డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు

### అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం

### గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

**గుంటూరు,జూన్ 26సమయజ్యోతి:** రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

## పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ

**హైదరాబాద్,జూన్26సమయజ్యోతి:** హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్ట్రీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి

## -ఎందరో మహానుభావులకు జన్మస్థానం-పర్యాట రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి

## -అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం పవన్





**రాజమహేంద్రవరం,జూన్26 సమయజ్యోతి:**

రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశ ముంది. శక్తిమంతమైన నాయ కులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంత మవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగా మంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశం సించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతా మన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిం చామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.





# ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు

## -నెలరోజుల పాటు ఆషాఢమాస వేడుకలు-తొలిసారెను సమర్పించిన ఇవో దంపతులు

**విజయవాడ,జూన్26సమయజ్యోతి:**

ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతోంది. స్వర్ణాభరణాలతో పసిడి కాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి భక్తులు సారెను తీసు కొస్తున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాసం సందర్భంగా.. గురువారం నుంచి జులై 24 వరకు కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనానాయక్ దంపతులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలారి నకదుర్గమ్మ ఆలయం లో గురువారం నుంచి నెల రోజులపాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనా నాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పిం చామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. తెలం గాణ నుంచి అమ్మవారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయన్నారు. జులై 8 , 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనా నాయక్ వెల్లడించారు. ఆషాఢ మాసాన్ని పురస్క రించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆన వాయితీ. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శనం అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలిచ్చారు. వారాహి ఉత్సవాలు జులై 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు.

# తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

## -కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జిపిఎస్ అమరిక

## -వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే హత్య-వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ

**గద్వాల,జూన్26సమయజ్యోతి:**

భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.

# రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

## మరో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు చేపడతాం

## మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వెల్లడి

**విజయవాడ,జూన్26సమయజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్ని స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, నూతన భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో ఏపీ ఫైబర్ నెట్‌ని పూర్తిగా పునరుద్దరిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టలను ఈ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి చేశారు.





# ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు కోటి విరాళం

**తిరుమల,జూన్26సమయజ్యోతి:**

తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు గూగుల్ వైస్ ప్రెసిడెంట్, ఎన్ఆర్ఐ తోట చంద్రశేఖర్ రూ.కోటి విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి దీనికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను బీఆర్ నాయుడు అభినందించారు. మరోవైపు అమలాపురం వాసి నిమ్మకాయల సత్యనారాయణ తితిదేకు 2వేల హెల్మెట్లను అందించారు. తితిదే ఛైర్మన్‌ను కలిసి రూ.15లక్షల విలువైన హెల్మెట్లను విరాళంగా అందజేశారు.



# సత్వరంగా ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

## జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు

**అమరావతి,జూన్26సమయజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పోలవరం-బనకచర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్పొరేషన్. అలాగే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకూ పని చేస్తుంది. విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో 'జలహారతి' కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. బనకచర్లతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేలా ఈ సంస్థకు బాధ్యతలు అప్పగించింది ఏపీ ప్రభుత్వం. కాగా, తెలుగు రాష్ట్రాల్లో పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోవాలని చూస్తోందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టు కోసం తాజాగా జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. అమరావతి కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు సర్కార్ పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# సూర్యకుమార్ యాదవ్ సర్జరీ సక్సెస్

## బంగ్లాదేశ్ టూర్‌కు దూరం కానున్న సూర్యకుమార్



టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ పూర్తయింది. జర్మనీలో సూర్యకు స్పోర్ట్స్ హెర్నియాకు విజయవంతంగా సర్జరీ చేశారు డాక్టర్లు. దీని గురించి సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఆపరేషన్ తర్వాత ఒక ఫోటోను షేర్ చేస్తూ అప్‌డేట్ ఇచ్చాడు. 34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెట్ జట్టుకు టీ20 కెప్టెన్‌గా సేవలు అందిస్తున్నాడు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ సూర్యకు టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించింది.సూర్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా అకౌంట్లో ఓ ఫోటోను షేర్ చేస్తూ, “లైఫ్ అప్‌డేట్, పొత్తికడుపు కుడి దిగువ భాగంలో స్పోర్ట్స్ హెర్నియాకు సర్జరీ పూర్తయింది. సర్జరీ సక్సెస్. ఇప్పుడు నేను కోలుకుంటున్నానని చెబుతున్నందుకు సంతోషంగా ఉంది. క్రికెట్ స్టేడియంలోకి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను” అని రాసుకొచ్చాడు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు పూర్తయింది. దీని తర్వాత టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుంది, ఆ తర్వాత టీ20 సిరీస్ ఆడుతుంది. మొదటి టీ20 ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న షెడ్యూల్ చేశారు. సూర్య కుమార్ యాదవ్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం కనిపించడం లేదు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి 6 నుంచి 12 వారాల వరకు సమయం పడుతుంది. పూర్తి ఆరోగ్యంతో సూర్య మళ్లీ బ్యాట్ పట్టాలంటే మూడు నెలలు టైం పట్టేలా ఉంది.టీ20లో తరువాత మేజర్ ఈవెంట్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది. భారత్, శ్రీలంకలో హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించనుంది. ఇందులో మొత్తం 20 జట్లు తలపడతాయి. ఈ పోటీ ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. టీమిండియాకు లేటు వయసులో ఎంట్రీ ఇచ్చాడు. 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సూర్యకుమార్ యాదవ్ 1 టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలు, టీ20లలో అతను 773 రన్స్, 2598 పరుగులు చేశాడు. వన్డేలలో సూర్య 4 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ లేని సూర్య టీ20ల విషయానికి వస్తే ఈ ఫార్మాట్‌లో 4 సెంచరీలు బాదేశాడు. 21 టీ20 అర్ధ శతకాలు సాధించాడు.స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్‌కు ముందు సూర్య ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ముంబై క్వాలిఫయర్స్ వెళ్లడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్య 16 ఇన్నింగ్స్‌లలో 717 పరుగులు చేయగా, ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2012లో %ఖూా% అరంగేట్రం చేసిన సూర్య 4 సంవత్సరాల పాటు కేకేఆర్ జట్టుకు ఆడాడు. 2018లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి పరుగుల వరద పారించాడు. టీమిండియా తలుపు తట్టి టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు.



# కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా

## కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్‌షిప్ చేశా

### యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కీలక వ్యాఖ్యలు

యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కెరీర్? ఆరంభంలో అదిరే ఆటతీరుతో ప్రశంసలు అందుకున్నాడు. రాబోయే రోజుల్లో టీమ్‌ఇండియాలో కీలక ఆటగాడిగా మారడం పక్కా అని మాజీలు సైతం అభిప్రాయపడ్డారు. అయితే ఆ తర్వాత పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ కోల్పోయిన పృథ్వీ ఇబ్బందుల్లో పడ్డాడు. వీటికితోడు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడంతో పృథ్వీ విమర్శల పాలయ్యాడు.ప్రస్తుతం కౌంటీ, దేశవాలీ మ్యాచ్?ల్లో ఆడుతున్నప్పటికీ పృథ్వీకి టీమ్‌ఇండియాలో చోటు కష్టంగా మారింది. మరోవైపు ఐపీఎల్?లోనూ అన్?సోల్డ్?గా మిగిలిపోవడం, అప్పుడప్పుడు కాంట్రవర్సీల్లో చిక్కుకోవడంతో అతడి కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితుల్లో పృథ్వీ తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్?కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. అలాగే కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను వెల్లడించాడు.‘కెరీర్?లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. క్రికెట్‌కు తక్కువ సమయం ఇస్తున్నానని అర్థమైంది. అయితే 2023 వరకు నేను రోజులో సగం సమయం మైదానంలోనే ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత కొన్ని చెడు విషయాలవైపు వెళ్లాను. కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్?షిప్ చేశాను. అయికే కెరీర్?లో మనం సక్సెస్ అయినప్పుడు అనేక మంది స్నేహితులు మన దగ్గరకు వస్తారు. నాకూ అదే పరిస్థితి ఎదురై, లైన్ తప్పాను. దీంతో అంతకుముందు రోజులో 8 గంటలు గ్రౌండ్?లో ఉండే నేను, కొత్త పరిచయాల తర్వాత ?4 గంటలే గడిపాను“అలాగే నాకు ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయాను. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ మీతో షేర్ చేసుకోలేను. నా తప్పిదాలను నేను అంగీకరించా. ఆ పరిస్థితుల్లో మా నాన్న నాకు మద్దతుగా నిలిచారు. కష్ట సమయాల్లో నాకు ధైర్యాన్ని ఇచ్చారు’ అని పృథ్వీ షా వివరించాడు.

# బుమ్రాతో మూడు మ్యాచ్ లే ఆడిస్తాం

## కెప్టెన్ గా గిల్‌కు సమయం ఇవ్వాలి

## టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో ఐదు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవిచూసింది. జట్టు ఓటమిపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక కామెంట్స్ చేశారు. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గిల్ కెప్టెన్సీ, బుమ్రా ఎన్ని మ్యాచ్?లు ఆడతాడు అన్న అంశాలపై ఆయన మాట్లాడారు. భారత టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన కెప్టెన్సీ ఓటమితో మొదలైందన్నారు.మ్యాచ్ నాలుగో రోజు మధ్యలో భారత్ కట్టుదిట్టంగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, చివర్లో వికెట్లు పతనమవడం, ఆపై ఇంగ్లాండ్ చేసిన అద్భుత ఛేజింగ్ వల్ల గిల్ నాయకత్వంలోని టీమ్ ఓటమిని మూటగట్టుకుంది. దీనిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి కీలక ఆటగాళ్ల టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత జట్టు పగ్గాలను గిల్ చేపట్టాడు.ఈ నేపథ్యంలో జట్టు ఓటమిపై గిల్?కు గంభీర్ మద్దతుగా నిలిచాడు. మ్యాచ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘ఇది కెప్టెన్?గా గిల్‌కు మొదటి టెస్ట్. సహజంగానే గిల్‌కు కొంత నర్వస్‌గా ఉండి ఉండొచ్చు. టెస్ట్ మ్యాచ్?లకు కెప్టెన్సీ చేయడం ఒక గొప్ప గౌరవం. గిల్ ప్రదర్శన అద్భుతం. ముఖ్యంగా మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన శతకంతో అతను తనేంటో నిరూపించుకున్నాడు. ఇప్పుడే అతనిపై నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. అతనిలో మంచి కెప్టెన్ కావడానికి కావాల్సిన అన్నీ ఉన్నాయి. కాబట్టి సమయం ఇవ్వాలి’ అని గంభీర్ అన్నారు. అంతేకాదు, టెస్ట్ కెప్టెన్సీ అప్పగించడం అంటే గిల్?ను లోతైన సముద్రంలోకి తోసినట్లే, అతను అది అధిగమించి ఒక నిజమైన ప్రొఫెషనల్‌గా బయటపడతాడన్న నమ్మకం నాకు ఉందని గంభీర్ అభిప్రాయపడ్డారు.ఇంగ్లాండ్?తో జరిగిన తొలి టెస్టులో ఆఖరిరోజు ఇంగ్లాండ్‌కి గెలిచేందుకు 22 పరుగులే కావాల్సిన సమయంలో రెండో న్యూ బాల్ వచ్చింది. ఆ సమయంలో అందరూ బుమ్రాకు బౌలింగ్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఇవ్వలేదు. దీంతో బూమ్రాకు బౌలింగ్ ఇస్తే పరిస్థితి మారిపోయేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఇదే విషయాన్నివిలేకరులు గంభీర్?ను అడగ్గా, మిగిలిన బౌలింగ్ యూనిట్‌పై కూడా పూర్తి నమ్మకముందని సమాధానమిచ్చారు. అయితే ప్రస్తుతం ఇంగ్లాండ్ టూర్?లో ఉన్న బౌలింగ్ యూనిట్ కు తక్కువ అనుభవం ఉందన్నారు.‘ఈ బౌలింగ్ టీమ్?లో ఒకరికి ఐదు టెస్టుల అనుభవం,మరొకరికి నాలుగు,ఇంకొకరికి రెండు,ఇంకొకరు ఇప్పటికీ అరంగేట్రం చేయలేదు. వాళ్లకు సమయం ఇవ్వాలి. ఇంతకుముందు మన బృందంలో 40 టెస్టులకుపైగా అనుభవం ఉన్న నలుగురు పేసర్లు ఉండేవారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,దక్షిణాఫ్రికాల్లో టెస్టు ఆడాలంటే అనుభవం చాలా అవసరం’అని గంభీర్ వివరించారు. ప్రతి టెస్ట్ తర్వాత వాళ్లను వెంటనే అంచనా వేస్తే మంచి బౌలింగ్ దళం ఎలా తయారవుతుంది? అని గంభీర్ ప్రశ్నించారు. ఇప్పుడున్న వాళ్లలో బుమ్రా, మోహమ్మద్ సిరాజ్‌లకు తప్ప మిగిలిన వారికి అంత అనుభవం లేదన్నారు. అనుభవం అయితే లేదు కానీ, వారి ఆటలో నాణ్యత ఉందన్నారు. ఈ టూర్ గురించి కాదు, దీర్ఘకాలికంగా సేవలందించే బౌలింగ్ లైనప్ తయారు చేయడమే మా లక్ష్యమని గంబీర్ స్పష్టం చేశారు.అలాగే, ఇంగ్లాండ్ తో జరిగే ఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్ లో జస్ప్రిత్ బుమ్రాను మూడు మ్యాచ్ లను మాత్రమే ఆడిస్తామని మేనేజ్మెంట్ గతంలో చెప్పింది. ఆ మాటకు తాము కట్టుబడి ఉన్నామని గంభీర్ స్పష్టం చేశారు. బుమ్రాకు వర్క్‌లోడ్ తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బుమ్రా లేకపోతే భారత్ గెలవలేదన్న వాదనను ఆయన తోసిపుచ్చారు.


## కోచ్ పాత్ర ఇప్పుడెంతో అవసరం..

ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో భారత్ ఓడిపోవడంపై మాజీ కోచ్ రవి శాస్త్రి అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ విడివిడిగా మాట్లాడి, వాళ్లలో జవాబుదారి తనాన్ని తీసుకు రావాలని సూచించాడు. నిజానికి అంతగా అంచనాలు లేకుండా ఇంగ్లాండ్ టూర్ కు వెళ్లిన భారత జట్టు తొలి టెస్టులో అదిరే ప్రదర్శననే ఇచ్చింది. జట్టు తరపున ఐదు సెంచరీలు నమోదు కావడంతో ఇండియా రెండు ఇన్నింగ్స్ లోనూ భారీ స్కోరే సాధించింది. అయితే కీలకదశలో కుప్పకూలి పోవడం, క్యాచ్ లు నేలపాలు చేయడంతో చివరకు ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో పరాజయం పాలైంది. ఈ క్రమంలో పొరపాట్లు చేసిన ఆటగాళ్లతో సమావేశమై, వారిని తిరిగి గాడిలో పెట్టాలని సూచించాడు. ప్రస్తుతం తరుణంలో జట్టు పరిస్థితిని చక్కదిద్దేందుకు కోచింగ్ స్టాఫ్ పాత్ర కీలకమని గుర్తు చేశాడు. కెప్టెన్ గా అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్ లోనే కెప్టెన్ శుభమాన్ గిల్ ఆకట్టుకున్నాడని శాస్త్రి తెలిపాడు. తను బ్యాటింగ్ లో ముందుండి సెంచరీ చేసి, తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు చేసేందుకు ప్రేరేపించాడని పేర్కొన్నాడు. అయితే ఆటాగాళ్లు క్యాచ్ లు డ్రాప్ చేయడం తన చేతుల్లో లేదని, మొత్తానికి పెట్టుకున్న అంచనాలకు తగినట్లుగా గిల్ రాణించడాని తెలిపాడు. అయితే ఈ మ్యాచ్ లో ఇండియాకు చాలా సానుకూల ఫలితాలు ఉన్నాయని, అయితే ఎక్కడైతే ఆటగాళ్లు గాడి తప్పారో వాళ్లతో విడిగా సమావేశమై పొరపాట్లను సరిదిద్దాలని సూచించాడు. పొరపాట్లు చేసే ఆటగాళ్లపై కాస్త కఠినంగా ఉండాలని సూచించాడు. జట్టులో ప్రతి ఆటగాడికి నిర్దిష్టమైన రోల్ ఉందని, జవాబుదారీ తనంతో ఆడాలని టీమిండియా ప్లేయర్లకు శాస్త్రి సూచించాడు. కొంతమందిపై ఆధారపడితే విజయాలు రావని సూచించాడు. ఇక ఈ మ్యాచ్ లో లోయర్ మిడిల్, లోయర్ ఆర్డర్ వైఫల్యం కావడంతో భారత్ అనుకున్నంత భారీ స్కోరు రెండు ఇన్నింగ్స్ లోనూ చేయలేక పోయింది. అలాగే పలు క్యాచ్ లు నేలపాలు కావడం కూడా శాపంగా మారింది. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ ఏకంగా మ్యాచ్ మొత్తం మీద నాలుగు క్యాచ్ లు డ్రాప్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ పుంజుకుని మ్యాచ్ ను కైవసం చేసుకుంది. రిషభ్ పంత్ కూడా రెండు క్యాచ్ లు జారవిడిచాడు. అలాగే బాగా హైప్ తో జట్టులో చోటు సంపాదించిన సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ తుస్సుమన్నారు. దీంతో రెండోటెస్టుకు ఈ లోపాలను సరిదిద్దుకోవాలని శాస్త్రి సూచిస్తున్నాడు.

# ఎన్టీఆర్, హృత్రిక కాంబో

## వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్ మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.






# సరైన భాగస్వామి కోసం వెయిటింగ్

ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.



# కన్నప్ప టీమ్‌కు విషెస్ చెప్పిన మనోజ్

భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న 'కన్నప్ప' చిత్ర బృందానికి సినీ నటుడు మంచు మనోజ్ శుభాకాంక్షలు చెప్పారు. సినిమా భారీ విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టింది. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని ప్రార్థిస్తున్నా. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్‌ల అందమైన జ్ఞాపకాలను బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తనికెళ్ల భరణిగారి జీవితకాల కల జీవం పోసుకుని, శుక్రవారం విడుదలకానుండటం సంతోషంగా ఉంది. మంచి మనసున్న ప్రభాస్‌గారు, లెజెండరీ నటులు మోహన్‌లాల్ గారు, అక్షయ్‌కుమార్ గారు, ప్రభుదేవా గారు ఇలా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. వీళ్లంతా ఈ సినిమా కోసం చేసిన సాయం, చూపించిన ప్రేమ, నమ్మకం ఎంతో గొప్పవి. ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ ప్రయాణానికి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మంచు మనోజ్ పెట్టిన పోస్టులో ఎక్కడా కూడా తన సోదరుడు, 'కన్నప్ప' కథానాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.



# శరవేగంగా పెద్ది షూటింగ్ త్వరలో జాయిన్ కానున్న జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷–లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷–గ్గ÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685